మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# నిబద్ధతకు నిదర్శనం ఏచూరి

**సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రం దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్టు ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి సంస్మరణ సభ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారనీ 1985 లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో 1985 లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో 1988 లో కేంద్ర కార్యవర్గంలో 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కడం ఆయన నిబద్ధతకు నిదర్శనని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి


సాతర్లలో వర్షాలకు మిరప పంటలో ఆగిన వర్షపునీరు

# 710 ఎకరాల్లో పంటనష్టం

- ఇటిక్యాల మండలంలో అధికారుల సర్వే
- ఉన్నతాధికారులకు నివేదిక

**ఇటిక్యాల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాలలో రైతులు ఖరీఫ్ సీజన్లో జులై, ఆగష్టు నెలలో కంది, పత్తి, మిరప, వరి, పొగాకు, వేరుశనగ, తదితర పంటలు సాగు చేసుకోగా బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆగష్టు, సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు ఖరీఫ్ సీజన్లో సాగు చేసుకున్న పంటలు భారీ వర్షాల కారణంగా రైతులు ఖరీఫ్ సీజన్లో సాగు చేసుకున్న పంటలు భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నాయి. దీంతో ముఖ్య మంత్రి క్షేత్రస్థాయిలో ఏఈవోలు పంట పొలాలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ కు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాలతో ఏఈవోలు గ్రామాలలో పర్యటించి పంట నష్టపోయిన రైతుల పంటల వివరాలను ఎంత మేర నష్టం జరిగిందో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వగా గ్రామాల ఏఈఓ లు పొలాలను పరిశీలించి పంట నష్టం అంచనా వేసి నివేదిక ఇచ్చారని మండలంలోని 21 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఇందులో 19 రెవెన్యూ గ్రామాలలో భారీ వర్షాల కారణంగా 710 ఎకరాలలో పత్తి, మిరప, కంది, వరి, పొగాకు, తదితర పంటలకు నష్టం జరిగినట్లు జిల్లా కలెక్టర్ , జిల్లా వ్యవసాయ అధికారికి నివేదిక అందజేసినట్లు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. మండలంలో 566 మంది రైతులు, 710 ఎకరాలలో పై పంటలు నష్టం వాటిల్లినట్లు గుర్తించామని ఏవో తెలిపారు. వేములలో 89 ఎకరాలు వావిలాలలో 30, వల్లూరులో 165. ఉదండాపురంలో 38, షాబాద్‌లో 57 సాతర్లలో 63, తిమ్మాపురంలో 9, పుటాన్‌దొడ్డి లో 10, మునగాలలో 49, మొగిలి రావాల్ చెరువులో 49, కొండేరులో 9, ఇటిక్యాలలో 5, గోపాల్‌దిన్నేలో 6, చాగాపురంలో 24, బట్ల దిన్నేలో 5 ఎకరాల చొప్పున కంది, పత్తి, మిరప, పొగాకు, వరి తదితర పంటలు నష్టం పోయినట్లు నివేదికను జిల్లా అధికారులకు పంపినట్లు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు.


మునగాల గ్రామ సమీపంలో భారీ వర్షాలకు దెబ్బ తిన్న పత్తి పంట

## ఆర్గానిక్ పంటలను పండించాలి

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి
- గద్వాల బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆర్గానిక్ దినోత్సవం

4

## పిడుగుపాటుకు మహిళ మృతి

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మమ్మాయిపల్లి శివారులో ఘటన

4

# ముద్ర పడాలన్నా పైకం ఇవ్వాల్సిందే..!

**ఒక్కో డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు**

- ఇంటి రిజిస్ట్రేషన్‌కు రూ.5నుంచి10వేలు
- పైసలు ఇవ్వకుంటే పని జరగదు..ఫైల్ కదలదు..
- అన్నీ కాగితాలు సక్రమంగా ఉన్నా డబ్బులు ఇవ్వాల్సిందే..
- జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వసూళ్ల దందా





**మహబూబ్‌నగర్ బ్యూరో, జడ్చర్ల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వసూళ్ల పర్వం కొనసాగు తున్నది. ఏ ఫైలు కదలాలన్నా, ఏ డాక్యుమెంట్ ఓకే కావాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందే. అన్నీ పత్రాలు సక్రమంగా ఉన్నా మాముళ్లు ఇవ్వాల్సిందే. జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక్కో డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు ఫిక్స్ చేసినట్లు తెలుస్తున్నది. ఫ్లాట్ రిజిస్ట్రేషన్, ఇంటి రిజిస్ట్రేషన్, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ ఇలా ఏ పనికి అయినా పైకం చెల్లించాల్సిందే. లేదంటే ఫైలు కదలదు. అధికారుల వాటా కలుపు కొని డాక్యుమెంట్ తయారీ ఖర్చులకింద వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. అన్ని రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాక సాయంత్రం ఫైళ్ల లెక్క ప్రకారం ప్రతి డాక్యుమెంట్‌కు ముందే నిర్దేశించిన డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే కార్యాలయంలో పనిచేసే ఓ వ్యక్తి వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వసూళ్ల పర్వం చర్చనీయాంశమైంది.

### ఒక్కో ఫైలుకు ఒక్కో రేటు..

జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక్కో ఫైలుకు ఒక్కో రేటు అన్న చందంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతున్నది. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి రిజిస్ట్రేషన్‌కు రూ.5వేలు, మున్సిపాలిటీ పరిధిలో రూ.10వేలు చెల్లించాల్సిందే. అదేవిధంగా ఒక్కో డాక్యుమెంట్‌కు రూ.500 ఇవ్వాల్సిందే. లేదంటే ఫైలు ముందుకు కదలదు. అదేంటి నేను పత్రాలు సక్రమంగా సమర్పించాను కదా..అనేవాళ్లు ఉన్నా అదేమీ కుదరదు..డబ్బులు చెల్లించాల్సిందే అని స్థానికులు అంటున్నారు. సాయంత్రం వరకు అన్ని రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాక ఓ వ్యక్తి వచ్చి అన్ని ఫైళ్లకు ఇంతకముందే నిర్దేశించినట్లుగా డబ్బలు వసూళ్ల చేసి అధికారులు సైతం సమయపాలన పాటించడం లేదని రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు వాపోతు న్నారు. కార్యాలయం వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని, ఏ అధికారి ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొన్నదని చెబుతున్నారు. మ్యారేజ్ రిజిస్ట్రేషన్‌కు కూడా రూ.1000 వసూలు చేస్తుండడం గమనార్హం. ఇదే మని ఎవరైనా ప్రశ్నిస్తే ఇక ఫైలు కదలదు. ఎవ రూ పట్టించుకోరు. ఈ బాధ మనకెందుకు అనుకొని వీళ్లు ఇవ్వడం వాళ్లు తీసుకోవడం మామూలే అన్నట్లు తయారైంది వ్యవస్థ. ఆస్తి విలును బట్టి ఫైలుకు రూ.500నుంచి వేలు వసూలు చేస్తు న్నారు. లింక్ డాక్యుమెంట్లు సరిగా లేకపో వడం, సాక్షలు సమయానికి లేకపోవడం, రిజిస్ట్రేషన్ విలువ తగ్గించి చూపడం చేస్తే మరింత అదనంగా ముక్కు పిండి మరీ వసూలు చేస్తారు. ఇలా రోజు వారీగా వచ్చే మొత్తంలో ప్రతి ఒక్కరికీ వాటా ఉంటుందని తెలుస్తున్నది. చివరకు రిజిస్ట్రార్ సంతకం తర్వాత స్టాంప్ వేయడానికి సైతం రూ.50వసూలు చేయడం కొసమెరుపు.




# 231 వాహనాలు సీజ్

- పుల్లూరు చెక్ పోస్టు వద్ద మెగా తనిఖీలు
- ఆట్లో పరిమితికి మించి తరలిస్తే చర్యలు
- పర్యవేక్షించిన జోగుళాంబ గద్వాల ఎస్పీ శ్రీనివాస రావు


పోలీసుల తనిఖీలో ఎలాంటి ధృవపత్రాలు లేని ద్విచక్ర వాహనాలు (ఇన్‌సెట్లో) జాతీయ రహదారి పై ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

**ఇటిక్యాల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** 44 వ నెంబర్ జాతీయ రహదారి పుల్లూరు చెక్ పోస్టు వద్ద జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో వాహ నాల తనిఖీ జరుగుతుండగా మెగా వాహనాల తనిఖీని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పర్య వేక్షించారు. మెగా వాహనాల తనిఖీలో ముగ్గురు సీఐలు, 18 మంది ఎస్ఐలు, 180 మంది పోలీస్ సిబ్బందితో నిర్వహించారు. ఇందులో బస్సులు, కార్లు, గుడ్స్, ఆటో లలో క్షుణన్నంగా తనిఖీలు, బ్రీత్ అనలైజర్స్‌తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, ట్రాఫిక్ ఉల్లంఘించిన వారికి జరిమానాలు, అను మానాస్పద వ్యక్తులకు ఫింగర్ ప్రింట్ తనిఖీలు చేపట్టగా తనిఖీల్లో ఏలాంటి పత్రాలు లేని 05- బొలిరో వాహనాలు, 124 - ఆటోలు, 102 ద్విచక్ర వాహనాలు సీజ్, 16 డిడి కేసు లు, 35 ఓవర్ స్పీడ్ కేసులు నమోదుచేశారు. మెగా వాహనాల అనిఖీని డి.ఎస్పీ సత్యనారా యణ ఆధ్వర్యంలో జిల్లా సివిల్, సాయుధ బలగాలు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దుల్లో మెగా వాహనాల ను పోలీస్ మెగా వాహన తనిఖీల్లో కర్నూల్ వైపు నుండి ఇటు హైదరాబాద్ వైపు నుండి ప్రతి వాహనాన్ని తనిఖీలు నిర్వహిం చగా ఆ వాహనాల డ్రైవరు లకు బ్రీత్ అనలై జర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వ హించారు. వాహనాలలో పరిమితికి మించి ప్యాసింజర్ లను తీసుకెళుతున్న వాహనాలను సీజ్ చేసి జరిమానాలు విధించారు, గూడ్స్ వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అందుకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. బస్సులను సైతం ఆపి ప్యాసింజర్ బ్యాగ్ లను తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్‌ను పరిశీలించారు. తనిఖీల్లో 76 బస్సులు, 256 గూడ్స్ వాహనాలు, 168 లారీలు, 171 కారు, 134 ఆటోలు, 365 బైక్ లను తనిఖీలు చేశారు. తనిఖీల్లో ఏలాంటి ధ్రువ పత్రాలు లేని 5 బొలిరో వాహనాలు, 124-ఆటోలు, 102 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి, 16 డిడి కేసులు, 35 ఓవర్ స్పీడ్ కేసులు, 12 స్పాట్ చలాన్స్ నమోదు చేశారు. ఈ సందర్భంగా వాహన దారలతో, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లా 3 రాష్ట్రాలకు సరిహద్దుగా ఇల్లీగల్ మెటీరియల్ ట్రాన్స్ పోర్ట్ కాకుండా ఉండేందుకు, గూడ్స్ వాహనాలలో ప్యాసింజర్స్ ను తరలించకుండా ఉండేందుకు, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకుండా ఉండేం దుకు వాహనదారులకు, ప్రయాణికులకు కూలీ లకు అవగాహన కల్పించేందుకు మెగా వాహన తనిఖీలు చేపట్టినట్టు ఎస్పీ వివరించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని, గూడ్స్ వాహనాలలో ఎట్టి పరిసితులోనూ ప్రయాణికులను తరలిం చకూడదని, ఈ మధ్యనే –మిగతా4లో..


ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు

# 38ఎకరాలు.. రూ.4.70కోట్లు

- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి చొరవతో
- పెండింగ్ పరిహార బిల్లులు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

**బిజినపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** మార్కండేయ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా 38 ఎకరాల భూములు కోల్పోయిన రైతాంగానికి పరిహారం బిల్లులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టిన మార్కండేయ ప్రాజెక్టు పైప్‌లైన్లు వెళ్లిన రైతులకు అందాల్సిన పరిహారం అందకపోవడంతో ఏడాదిన్నరగా ఎదురుచూపులు తప్పలేదు. దీంతో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రైతులు కోల్పోయిన భూపరిహారాన్ని మంజూరు చేయించారు. 38 ఎకరాలకు రూ.4కోట్ల 70 లక్షల మంజూరైనట్లు వివరించారు. పెండింగ్ బిల్లుల మంజూరిపై ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి చొరవ చూపినందుకు మాజీ సర్పంచ్ అవంతి శంకర్, గిరిజన రాష్ట్ర నాయకులు వాల్యానాయక్, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.


ఉత్సవ కమిటి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

# శరన్నవరాత్రులు వైభవంగా జరుపుకోవాలి

- భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా దసరా ఉత్సవాలు
- ఉత్సవ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా దేవి శరన్నవరాత్రులు జరుపుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్య సమాజ్ భవన్ (దయానంద విద్యా మందిరం) లో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవ కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న దేవి శరన్నవరాత్రులను ఎంతో వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిం చుకోవాలని ఆకాంక్షిం చారు. మొన్న జరిగిన వినాయక చవితి పండుగను ఎంత ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందో అదే స్ఫూర్తితో రానున్న దసరా నవరాత్రులను కూడా అంతే ఘనంగా –మిగతా4లో..

# అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలి

- క్రీడల్లో మహబూబ్‌నగర్‌ను అగ్రగామిగా నిలపాలి
- ఒలంపిక్ సంఘం సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (క్రీడలు) ఎపి జితెందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** రానున్న ఐదు సంవత్సరాల్లో జిల్లా నుంచి మంచి క్రీడా కారులను తయారు చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మె ల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానం లోని, ఇండోర్ స్టేడియం వేదికగా జరిగిన ఒలింపిక్ సంఘం ఎన్నికలు సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో ఎంద రినో మంచి క్రీడాకారులను తయారు చేసిన చరిత్ర మహబూబ్‌నగర్‌కు ఉందని, మహబూబ్‌నగర్ జిల్లాలో క్రీడాకారులకు కొదవ లేదని, గ్రామీణ ప్రాంతాల్లో నుంచి క్రీడాకారులను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులను తయారు చేయాల్సిన బాధ్యత నూతనంగా ఎంపికైన ఒలింపిక్ సంఘంపై ఉందన్నారు. వచ్చే 5 సంవత్సరాలు మహ బూబ్‌నగర్ జిల్లాకు గోల్డెన్ పీరియడ్ అని ఇలాంటి మంచి అవకాశం మళ్లీ రాదని ఆయన అభిప్రాయప డ్డారు. అందుకే నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సోదరు డు ఎన్‌పి వెంకటేష్ మిగతా సభ్యులతో చర్చించి మహ బూబ్‌నగర్ జిల్లాను క్రీడల్లో అగ్రగామిగా నిలపడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన కోరారు. మహ బూబ్‌నగర్ జిల్లాకు మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం అవసరం ఉందని ఎంవిఎస్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని, అలాగే రైఫిల్ షూటింగ్ శిక్షణకు ఎక్కువ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కూడా అవసరం ఉండద ని, ఎక్కువ మంది క్రీడాకారులకు కూడా అవకాశం ఉం టుందని, రైఫిల్ షూటింగ్ శిక్షణకోసం కృషి చేయాలని, పాలిటెక్నిక్ కళాశాల, పాలమూరు యూనివర్సిటీ వద్ద శిక్షణ కోసం కావాల్సినంత అనువైన స్థలం కూడా ఉందని ఎపి జితెందర్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఎపి జితెందర్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డిఎస్ఓ శ్రీనివాస్, ఒలింపిక్స్ అసోసియేషన్ ఎన్నికల అబ్జర్వర్ సతీష్, ఎన్‌పి వెంకటేష్, వి.మనోహర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, అమరేందర్‌రాజు పాల్గొన్నారు.


హాజరైన ఎమ్మెల్యేలు యెన్నం, కసిరెడ్డి, జితెందర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



## పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టపరచాలి..

**మక్తల్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టపరచాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.కొండయ్య అన్నారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని చందా పూర్‌లో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. యువతను ఆకర్షించే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అర్బన్ మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, రాములు, కొండయ్య, రంకుల ఆంజనేయులు, నర్సింలు, రాములు, రాజు, హనుమంతు, హోటల్ వెంకటప్ప, ప్యాట్ల లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**రామసముద్రంలో...** మండలంలోని రామసముద్రం, మాదన్‌పల్లి గ్రామాల్లో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్, నాయకులు శ్రీకాంత్, తిరుపతి, వెంకటయ్యగౌడ్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రె కాపరులకు న్యాయం చేయాలి..

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా ఎర్రమోరును ఫ్లై ఓవర్ దగ్గర ఇటీవల బస్సు ప్రమాదంలో 150 గొర్రెలు కోల్పోయిన గొర్రెల కాపరులను అన్ని విధాలుగా ఆదుకుని న్యాయం చేయాలని యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలం ఓబ్లాపూర్ గ్రామానికి చెందిన అనంతమ్మ, గంటె మల్లేష్, పూజారి సీనప్ప దాదాపు 154కు పైగా గొర్రెలను ప్రైవేట్ సంస్థకు చెందిన బస్ ఢీకొట్టి చంపించడం దారుణమని ఇది చాలా విషాదమని అన్నారు. జరిగిన సంఘటనను చూస్తూ మనసు బాధించిందని అన్నారు. అపార నష్టం జరిగిన సందర్భంగా ప్రభుత్వం వారికి మానవత్వ దృక్పదంతో గొర్రెల కాపరుల కుటుంబాలను ఆదుకొని తగిన ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆ ప్రైవేట్ బస్సుకు ఇన్సూరెన్స్ ఉంటుందరీ, వారిచే నష్టపరిహారం ఇప్పించడానికి కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం ఇవ్వడానికి ప్రయత్నించాలని డిమాండ్ చేశారు.



జి. రఘువీర్ యాదవ్

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** జోగిని కుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే దామరగిద్ద మండలం ఆశన్‌పల్లి గ్రామానికి చెందిన జోగి సునిత భర్త జోని నవీన్, వలస కూలీలు హైదరాబాద్ నగరంలో కిరాయి ఇంట్లో ఉంటూ పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. భార్య పురిటినొప్పులతో బాధపడుతుండగా హైదరాబాద్ నగరంలోని నీలాపూర్ ఆసుపత్రికి తరలించారు. జోగి సునిత కవల పిల్లలకు జన్మనిచ్చి ఆమె మృతి చెందింది. కుటుంబానికి తీరని లోటు మిగిల్చింది. విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ జోగి కుల సంఘం సభ్యులు వారి కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబానికి రూ. 28,700 అందజేశారు. కార్యక్రమంలో జోగిరాజు, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సి. మల్లప్ప, కె.సదానందం, జోగిబాలు, కె. చెన్నప్ప, డా. శ్రీనివాస్, కె. శ్రీనివాస్, శ్రీధర్, జోగి రవి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

## పిడుగుపాటుకు మహిళ మృతి

**బిజినపల్లి,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** మమ్మాయిపల్లి శివారులోని బద్దుల అమరేందర్ పంట పొలం సమీపంలో పిడుగుపాటుకు నక్కనీలమ్మ(38) అక్కడికక్కడే మృతిచెందింది. అదే గ్రామానికి చెందిన మృతురాలు అక్క నాగేంద్రమ్మతో పాటు,గ్రామ సమీపంలోని పంటపొలాల్లో గేదెలను మేత మేపేందుకు తీసుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి పిడుగు పడడంతో నీలమ్మ అక్కడికక్కడే మృతి చెందగా నాగేంద్రమ్మ స్పృహ కోల్పోయినట్లు గ్రామస్తులు తెలిపారు.వెంటనే 108అంబులెన్స్‌లో నాగేంద్రమ్మను ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డట్లు వివరించారు. మృతి చెందిన నీలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కదిరె రాము, శ్రీనివాసులు, వెంకటయ్య తదితరులు కోరారు.

## దేవాలయ అభివృద్ధికి పది లక్షల విరాళం

**ఆత్మకూర్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామానికి చెందిన ఎన్నారై ఎం.రఘునాథ్ రెడ్డి గ్రామంలోని పాండురంగ స్వామి దేవాలయాలను అభివృద్ధికి పది లక్షల రూపాయలు విరాళం ఇచ్చినట్లుగా దేవాలయ కమిటీ చైర్మన్ యుగంధర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో దేవాలయ కమిటీకి గత నెలలోనే నూతన కమిటీని ఏర్పరచిన నేపథ్యంలో గ్రామానికి చెందిన ఎన్నారై రఘునాథ్‌రెడ్డిని కలిసి దేవాలయ అభివృద్ధి కోసం సహకార అందించాలని కోరిన వెంటనే దేవాలయ అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు విరాళం ఇవ్వడమే కాకుండా భవిష్యత్తులో కూడా అభివృద్ధి కోసం తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చినట్లుగా యుగందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం రోజు పాండు రంగస్వామి దేవాలయ ప్రాంగణంలో 10 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన రఘునాథ్‌రెడ్డిని దేవస్థాన కమిటీ ఆధ్వరనయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లతో పాటుగా గ్రామానికి చెందిన పలువురు, పెద్దలు పాల్గొన్నారు.



ఎన్నారై రఘునాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న దేవస్థాన కమిటీ

## కొత్తకోటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొత్తకోట సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కొత్తకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004, 05 పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణంలో 20 యేండ్ల తరువాత విద్యార్థులు ఒకచోటుకు చేరుకొని అనందంగా గడిపారు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు హాజరై సందడి చేశారు.2004,05లో పాఠశాలలో జరిగిన విషయాలు గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఆటపాటలతో ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో పూర్వఉపాధ్యాయులు నర్సింహులుగౌడ్,నర్సింహారెడ్డి, సత్యనారాయణ,ఆంజనేయులు, జాకిర్, రమేష్, నీలిమ, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి 60 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**ఇటిక్యాల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాకు చెందిన విష్ణు ఈనెల 18 వ తేదీన మృతి చెందిన విషయం తెలిసిందే. మృతునికి భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉండటంతో ఆ బాదిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎర్రవల్లి చౌరస్తాకు చెందిన హమాలి కార్మికులు విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి ఆదివారం వారి నివాసంలో కుటుంబ సభ్యులకు 60వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు.



# అశాస్త్రీయమైన సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలి

### రేషనలైజేషన్ జిఓ వెంటనే సవరణ చేయాలి.. డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామస్వామి

ఉప్పునుంతల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన రేషనలైజేషన్ జిఓ 25కు వెంటనే సవరణలు చేయాలని రాష్ట్ర కార్యదర్శి జక్క రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అశాస్త్రీయమైన, అసంబద్ధమైన జిఓలను తీసుకువచ్చి ప్రాథమిక విద్యా రంగాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పేద బిడ్డల చదువును ఆటంకపరిచే జిఓను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. నేటి సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తరగతికి ఒక టీచర్ ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగాన్ని, శాస్త్రీయంగా ముందుకు తీసుకుపోయి ప్రజల, తల్లిదండ్రుల, ప్రజలను, తల్లిదండ్రులను, విద్యార్థులను విద్యారంగం ఆకర్షించేదిగా ఉండాలన్నారు. కానీ ఈ జిఓ ద్వారా తల్లిదండ్రులకు, పేద ప్రజలకు ప్రభుత్వ విద్యా విధానంపై విశ్వాసం లేకుండా చేసి విద్యను ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే ఈ చర్యలని మేం భావిస్తున్నామన్నారు.ప్రాథమిక విద్యారంగం విద్యారంగం విద్యా వ్యవస్థకు పునాది అని ప్రాథమిక విద్యారంగంలో ఉపాధ్యాయులను లేకుండా చేసి, ఆశించిన అభ్యసన ఫలితాలు, గుణాత్మకమైన, నైపుణ్యత లేని విద్యనభ్యసించడం సరైన విధానం కాదని అన్నారు. పదిమందికి ఒక ఉపాధ్యాయుడు, 20 నుండి 40 మందికి ఇద్దరు ఉపాధ్యాయులు, 40 నుంచి 60 వరకు ముగ్గురు ఉపాధ్యాయులు ఒక పిఎస్‌హెచ్‌ఎం, ప్రతి 20 మందికి ఒక ఉపాధ్యాయుని నియమిస్తూ నిర్ణయం తెలుసుకోవాల్సిందిగా మేం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, జిల్లా నాయకులు గోవర్ధన్, యాదగిరిరావు, మోతిరామ్, ప్రభాకర్‌రావు, నర్సింహులు,డిటి నాయక్, సుజాత, పాండయ్య, ఎల్లయ్య, రాజు, తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, విజయ్ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జక్క రామస్వామి

## చెరుకు రైతులకు గిట్టుబాటు ధర 4800 ఇవ్వాలి..

### కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే.రాజన్న

**అమరచింత సెప్టెంబర్ 22 ,ప్రభాతవార్త:** జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేసిన ఇప్పటివరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన అన్నారు. ఆదివారం అమరచింత మండలంలోని మస్తీపూర్ గ్రామంలో ని జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో చేరుకున్న రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు రైతులకు టన్నుక 4800 ఇవ్వాలని అనేక ఉద్యమాలు చేస్తున్న ఫ్యాక్టరీ యజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమన్యం చెరుకు పంట కోతలు సమయంలోని ఎక్కువ లేబర్ ను తెప్పించాలని అలాగే కోతల సమయంలో రైతులకు సీరియల్ ప్రకారం లేబర్ ను కేటాయించాలని ఆయన కోరారు. చెరుకు పంటలకు వేరు పురుగు వల్ల చెరుకు రైతులు నష్టపోతున్నారని కృష్ణవేణి యజమాన్యం నష్టపోయిన చెరుకు రైతుల ను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు ఎక్కువ దిగుబడే పండే చెరుకు విత్తనాలను కృష్ణవేణి యజమాన్యం రైతులకు సరఫర చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాసారెడ్డి జి.రవి కె నారాయణ చంద్రసేనారెడ్డి భగవంతు రెడ్డి రాజశేఖర్ రెడ్డి బి రాజు శ్రీకాంత్ రాజేందర్ మురళీధర్ శివారెడ్డి మోహన్ రెడ్డి కె రాజేష్ ఎ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మస్తీపూర్ గ్రామంలో చెరుకు రైతుల సమావేశం

## తిరుచ్చివాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

### - మన్యంకొండలో దక్షిణకట్ట వరకు ఘనంగా సేవ - అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం

**దేవరకద్ర,సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్బగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

## కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలి

**అమరచింత సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్దం కావాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి, వెంకటేశ్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు సంఘాన్ని నూతన కార్మిక సంఘం టియుసిఐలో విలీనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు విజయం కోసం గత 50 ఏళ్లుగా పోరాటాలు నిర్వహించి ఐఎప్టియు ఆధ్వరనయంలో అనేక విజయాలు సాధించామని ఆయన అన్నారు. జాతీయస్థానంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా కార్మిక సంఘం ఏర్పాటు చేశామని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టియుసిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అలాగే ఈనెల 20 హైదరాబాదులో భారీ బహిరంగసభ ఏర్పాటు చేసి జాతీయస్థాయిలో కార్మిక సంఘం ఏర్పాటు చేసుకోబోతున్నామని ఈ సభకు కార్మికులు భారీగా పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎప్టియు జిల్లా అధ్యక్షులు అరుణ్‌కుమార్, ఐఎప్టియు జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, ఐఎప్టియు జిల్లా కోశాధికారి సి.రాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు, ఐఎప్టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్ , సామేలు, గణేష్, శ్రీను, కురుమయ్య, మక్బూల్, భక్తరాజ్, కురుమన్న, ముసలమణి, విజయ్, జిలాని, నాగరాజు, సత్తన్న, వెంకటయ్య, నరేందర్, నాగన్న, రమేశ్, చెన్నప్ప, చరణ్, అలివేల, తదితరులు పాల్గొన్నారు.



అమరచింత మార్క్స్ భవనంలో ఏర్పాటుచేసిన కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న ఐఎప్టియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్

## రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదివారం సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు సంతోష్, నరేష్‌లు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికావద్దని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువ ఉంది. కాబట్టి వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపే వారు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి. వాహనదారులు మెయిన్‌రోడ్డుపై ప్రమాదాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్‌పై ఇద్దరికి మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదన్నారు. సీట్‌లో సీట్ పర్మిట్ ఉన్నంత వరకే ప్యాసింజర్‌లను ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాల నడపాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సంతోష్, నరేష్, హెచ్‌జి ఆంజనేయులు, వాహనదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## శివాలయ మండపానికి మాజీ ఎంపిపి ఆర్థిక సహాయం..

**భూత్పూర్,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం కప్పెట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ మండపానికి తన వంతు సహాయంగా రు.లక్షా 116 విరాళాన్ని భూత్పూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి ఆదివారం ఆలయ నిర్వాహకులకు అందించి తన భక్తి భావాన్ని చాటుకున్నారు.కప్పెట గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు,ఆలయ నిర్మాణ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లోని మాజీ ఎంపిపి కదిరే నివాసానికి వెళ్లి శివాలయ మండపానికి ఆర్థిక సహాయం కోరగా,స్పందించిన మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి తన వంతు విరాళంగా రు.లక్షా 116 ప్రకటించి అందించారు.

మండపానికి విరాళాన్ని అందిస్తున్న మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి



### భూత్పూర్‌లో మిలాద్-ఉన్-నబీ జాగరణలు



మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం మత పెద్దలు

**భూత్పూర్,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** ఈద్ మిలాద్-ఉన-నబీ (జల్సే మిలాద్-ఉన్-నబీ సల్లేలాహూ అలైవా సల్లేం)జాగరణలు శనివారం రాత్రి ముస్లీంలు పట్టణంలోని జామై మజీద్,మదీనా మజీద్‌లలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు.జల్లాలో పట్టణానికి చెందిన ముస్లీంలు భారీ సంఖ్యలో హజరై మజీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు,నమాజ్‌లు జరిపారు.ఆదివారం ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### విద్యార్థులకు కరాటే బెల్టు టెస్ట్



విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

**మక్తల్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో ఆదివారం డ్రాగన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు బెల్ట్ టెస్ట్‌లను నిర్వహించారు. కార్యక్రమంలో 200ల మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. వీరిలో 100 మందికి ఎల్లో బెల్టులు, 40 మందికి గ్రీన్ బెల్టులు, 25 మందికి ఆరెంజ్ బెల్టులు, 25 మందికి బ్లూ బెల్టులు, 5 మందికి మెరూన్ బెల్టులు, 5 మందికి బ్రౌన్ బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో సలాంబిన్ ఉమర్, అంబ్రేష్, అంజన్ ప్రసాద్, ఎండి సలీం, మహ్మద్ హాజీబాబా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**మక్తల్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న కార్మికులకు చాలా కాలంగా బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుతున్నారని, తక్షణమే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు.పెంచిన వేతనాలను వెంటనే విడుదలచేయడంతోపాటు కార్మికులకు కనీసవేతనాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో పుంజనూరు ఆంజనేయులు, గోవిందరాజు,ప్రమీల, లక్ష్మీదేవమ్మ, మంగమ్మ, లక్ష్మి,శంకరమ్మ, మహిముదా,ఉమాదేవి,వెంకటమ్మ,నరసమ్మ పాల్గొన్నారు.

### దోషులను కఠినంగా శిక్షించాలి



ఆందోళన చేపట్టిన బి. కొండయ్య, తదితర నాయకులు

**మక్తల్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు పదార్థాలు కలిసినట్లు వస్తున్న ఆరోపణలపై తక్షణమే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, దోషులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎంపిపి బి.కొండయ్య డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదం ఘటనను నిరసిస్తూ ఆదివారం హిందూవాహిని ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, కల్లూరి నాగప్ప, సోమశేఖర్‌గౌడ్, రఘుప్రసన్నభట్, మంజునాథ్, రామ్‌మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

### జాగృతి ఆధ్వర్యంలో మన గుడి మన బాధ్యత



గోడలకు పెయింటింగ్ వేసిన దృశ్యం

**పెబ్బేర్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో హిందూ జాగృతం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఒక గుడిని శుభ్రపరుచుకుంటూ విజయవంతంగా కొనసాగుతున్న 11వ వారము శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం కిష్టారెడ్డి పేటలో పరిశుభ్రత కార్యక్రమం హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని మన గుడి మన బాధ్యత కార్యక్రమంలో గుడిని మొత్తం శుభ్రపరచి గుడి చుట్టూ ముట్టు పెయింటింగ్ వేయడం జరిగింది గుడిని శుభ్రపరిచిన హిందూ జాగ్రత సభ్యులకు వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ వాళ్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

### పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పెబ్బేర్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే తొలిమేగారెడ్డి పెబ్బేర్ మండలం కంచిరావుపల్లి గ్రామంలో జైపాల్ రెడ్డి కూతురు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘరెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలి అని కేక్ కట్ చేసి వారిని దీవించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, సత్యశిలా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిండెంట్ వెంకటేసాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ రాములు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నజీయర్ స్వామితో బహుమతులు

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** నారాయణపేట ప్రజ్ఞ వికాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన సాంస్కృతిక పోటీల విజేతలకు ఆదివారం త్రిదండి చిన్నజీయర్ స్వామి బహుమతులు అందించారు. మాతృభూమికి, జాతీయ నాయకులకు, దేశ సరిహద్దుల్లో సైనికులకు కృతజ్ఞతలు అనే అంశాలపై ఇంగ్లీష్, తెలుగు మీడియంలలో



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చిన్నజీయర్ స్వామి

వేర్వేరుగా ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించారు. ఈ మేరకు పోటీల్లో పాల్గొని హంసవాహిని, కృష్ణగోకులం, శ్రీసాయి స్కూల్‌కు చెందిన ఎల్లప్ప, మహేందర్ నాయక్, సోను రాథోడ్, లావణ్య, భాను, మీనాక్షి, దీపిక, అర్పిత, నితిన్‌కుమార్‌లు చక్కటి ప్రతిభ చూపి నగదు పురస్కారాలకు ఎంపికయ్యారు. వీరికి స్వయంగా త్రిదండి చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో తస్మా జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి రాజేష్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ, సుజాత, నమ్రత పాల్గొన్నారు.

## పట్టణ ఎస్‌ఐగా కళ్యాణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**గద్వాల సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌ఐగా కళ్యాణ్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలను ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతునన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించేవారి సమాచారం





బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ ఐ కళ్యాణ్ కుమార్

తనకు అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నూతన ఎస్ఐ కి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ ఎస్‌ఐగా పని చేస్తున్న శ్రీనివాస్ రావు మహబూబ్‌నగర్ కు బదిలీ అయ్యారు.

## శ్రీ గెల్వలాంబ మాత నూతన
## చైర్మన్‌గా నకినమోని శేఖర్ ముదిరాజ్

**వంగూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గెల్వలాంబ మాత దేవాలయ నూతన చైర్మన్‌గా నకినమోని శేఖర్ ముదిరాజ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ చైర్మన్ పదవిని ప్రతి రెండు సంవత్సరాలకొకసారి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే గత బ్రహ్మోత్సవాలతో చైర్మన్ వెంకటస్వామి పదవి కాలం ముగియడంతో బ్రహ్మోత్సవాల అనంతరం హుండీ లెక్కింపు రోజు నూతన కమిటీని ఎన్నుకోవడం అనవాయితీగా కొనసాగుతోంది. అధ్యక్షులుగా నకినమోని శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షు లుగా అక్కి మురళిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా



శేఖర్ ముదిరాజ్

గుడ్ల నర్వ సుమన్, కోశాధికారిగా సుంకరశెట్టి జనార్ధన్, కార్యదర్శి ఎల్ల శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శిగా లట్టుపల్లి చక్రవర్తితో పాటు మరి కొంత మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధి కోసం గ్రామ పెద్దల సహకారం, సలహాలు, సూచనలతో బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా చేయడంతో పాటు ఆలయ అభివృద్ధి కోసం పాటు పడుతానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జువ్వ కృష్ణయ్య, మేడిశెట్టి సురేష్, ఎల్లగౌడ్, నరేందర్‌గౌడ్, బాలు, దేవేందర్, ప్రకాష్, గెల్వయ్యగౌడ్, యాదగిరి, రాజు, శంకర్, శ్రీశైలం,రమేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## రైస్ మిల్ అసోసియేషన్
## రాష్ట్ర కోశాధికారిగా వెంకటరమణ..!

**కొత్తకోట సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ కోశాధికారిగా కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని విశ్వనాథం వెంకరమణ ఎన్నికయ్యారు శనివారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఏంగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటరమణ తెలిపారు.



రాష్ట్ర కోశాధికారిని సన్మానిస్తున్న జర్నలిస్టులు

నూతనంగా ఎన్నికనై వెంకటరమణను కొత్తకోట జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఇటీవల వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నానని తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించారనీ చెప్పారు.నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డి, రైస్ మిల్ అసోసియేషన్ ప్రతి సభ్యునికి, అలాగే ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న రైస్ మిల్ అసోసియేషన్ తరుపున పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సి న బియ్యన్ని ఇవ్వకుండా డిఫల్టార్ గా ఉన్న యజమానులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని రాష్ట్ర కమిటీతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ధనుష్, రాసమోని మురళీ మోహన్, వినోద్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ వద్ద ఆగి ఉన్న
## లారీని ఢీకొన్న కార్లు.. పాక్షికంగా ధ్వంసం..!!

**-ఇరువురికి తీవ్ర గాయాలు**

**భూత్పూర్,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** ఆగి ఉన్న లారీని ఢీకొనగా రెండు కార్లు ధ్వంసమైన సంఘటన ఆదివారం సాయంత్రం భూత్పూర్ జాతీయ రహదారి-44పై చోటుచేసకుంది. కర్నూల్-హైద్రాబాద్ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనకవైపు కర్నూల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు ఢీకొనగా మందు భాగం పాక్షికంగా దెబ్బతింది.ఇదే కారును వెనకవైపు నుంచి వస్తున్న మరో కారు ఢీకొనగా కారు పాక్షికంగా ధ్వంసమైంది.ఎస్సై చంద్రశేఖర్ నేతృత్వంలో భూత్పూర్ పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.



పాక్షికంగా ధ్వంసమైన కార్లు

## గెల్వలాంబ మాత హుండీ లెక్కింపు

**వంగూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** గత నెలలో వారం రోజుల పాటు నిర్వహించిన శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన అమ్మవారి హుండీని ఆదివారం గ్రామ పెద్దల సమక్షంలో లెక్కించారు. వారం రోజుల బ్రహ్మోత్సవాల్లో రూ. 1,61,600ల హుండీ ఆదాయం సమకూరింది. ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేయనున్నట్లు ఆలయ ప్రస్తుత చైర్మన్ నకినమోని శేఖర్ ముదిరాజ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు జువ్వ కృష్ణయ్య, మేడిశెట్టి సురేష్, ఎల్లగౌడ్, నరేందర్‌గౌడ్, బాలు, దేవేందర్, ప్రకాష్, గెల్వయ్యగౌడ్, యాదగిరి, రాజు, శంకర్, శ్రీశైలం,రమేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

# ఎమ్మెల్యే గెలుపులో క్రీయాశీలక పాత్ర...

**- కార్యకర్తలకు అనునిత్యం అండగా...**
**- 29 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సేవలకే అంకితం...**



అనాటి మంత్రి చిన్నారెడ్డితో మంద పాండురంగారెడ్డి (ఫైల్)



ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో మంద పాండురంగారెడ్డి (ఫైల్)

**వంగూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలంటూ పార్టీనే నమ్ముకొని అహర్నిశలు కృషి చేస్తూ తాను నమ్మిన నాయకుడి గెలుపు కోసం కార్యకర్తలతో మమేకమై కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని నేనున్నానే ధైర్యం కల్పించిన నాయకులకు పార్టీ అండగా ఉంటూ ప్రాతినిధ్యం కల్పిస్తుందని గల్లీ నుంచి రాష్ట్ర స్థాయి అధినేత వరకు ఈ మాటనే ఉచ్చరిస్తూ నమ్మిన కార్యకర్తల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పదవులను కట్టబెడుతూ అండగా నిలుస్తూ వస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతూ కార్యకర్తల్లో అసమ్మతి వచ్చిన ఎప్పుటికప్పుడు పరిష్కరిస్తూ పార్టీ నిర్ణయించిన ఆదేశాల మేరకే కట్టుబడి తమ నాయకుడిని గెలిపించుకుంటే తమ గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయనే ఆశతో కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపి 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రధాన పాత్ర పోషించారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను మండల వ్యాప్తంగా తాను ముందుండి నిరుపేదలను గుర్తించి వారికి అన్యాయం జరగకుండా సంక్షేమ పథకాలు అందించేందుకు అనాటి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో చర్చించి పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేశారు. అనాటి జిల్లా మంత్రి చిన్నారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, పెన్షన్లు, రేషన్‌కార్డులు, మహలక్ష్మి గ్రూపులకు అభివృద్ధి రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు అందించి అనాటి మంత్రి చిన్నారెడ్డితో ప్రశంసలు పొందారు.

వంగూరు మండలం మిట్టసదగోడు గ్రామానికి చెందిన మంద పాండురంగారెడ్డి 1995లో కాంగ్రెస్ పార్టీ క్రీయాశీలక కార్యకర్తగా పనిచేస్తూ 1999లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీగా గెలుపొంది గ్రామంతో పాటు మండలాభివృద్ధికి తోడ్పాటునందించారు. 2004లో మిట్టసదగోడు గ్రామానికి సర్పంచ్ బాధ్యతలను స్వీకరించి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 2014లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికై మండల, నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించారు. 2022లో మండల ప్రచార కమిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపుకు అహర్నిశలు పనిచేస్తూ మండలంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పొగు చేసి నాయకులతో మమేకమై ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలిపించుకొని అచ్చంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పర్చుకునేందుకు కృషి చేశారు. 1995లో అనాటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేవీఎన్‌రెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగుతూ గ్రామ సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేసి మండలంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా నిలిచారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీనే నమ్ముకొని అన్ని విధాలుగా నష్టపోయి పార్టీకి ఒమ్ము చేయకుండా నమ్మిన నాయకుడి వద్ద నమ్మకంతో ఉంటూ తన నాయకుడి గెలుపు కోసం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన మంద పాండురంగారెడ్డికి ఏ పదవి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## ఆత్మకూరుకు పూర్వవైభవం తెస్తాం కాంగ్రెస్ వేతలు

**ఆత్మకూరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మూడు ముక్కలుగా చీలిపోయిన ఆత్మకూరు పట్టణానికి పూర్వవైభవం తీసుకోస్తామని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురిని రవి కాంత్ మనివర్ధన్‌రెడ్డి ఇర్లదిన్నె శ్రీనివాసులు రఫీక్, తదితరులు వెల్లడించారు. ఆదివారం రోజు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికాంత్ జన్మదినం పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహ ఆవరణలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోభాగంగా ఉమ్మడిజిల్లాలోనే ఆత్మకూరుకు తీవ్ర నష్టం వాటిల్లిందని తద్వారా వ్యాపారస్తులు సెటిల్సు చాలా తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిడి శ్రీహరి, పూర్తి సహయ సహకారాలతో ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు వారు పేర్కొన్నారు.అంతేకాకుండా పరమేశ్వరస్వామి చెరువుకట్ట వెడల్పుకు సంబంధించి మినీ ట్యాంక్‌బండ్ల తరహాలో అభివృద్ధి చేస్తేనే ఆత్మ కొరకు మహర్దశ చేరకుండా ఉందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు తమకు సహయ సహకారాలు అందచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధులతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు తాము ఎమ్మెల్యే సహకారంతో కలిసి ముందుకు వెళ్లనున్నట్లుగా వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్ గౌడ్, వెంకటన్న, నాగరాజు, వంశీ తదితరులతో పాటుగా పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పరమేశ్ నియోజకవర్గ నాయకులు తులసి రాజు యాదవ్ , రహమతుల్లా పట్టణ అధ్యక్షులు విలేకరుల సమావేశంలో మాట్లాడిన మొదటిరోజు ఆదివారం పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశం పట్ల పలువురు విశేషంగా చర్చించుకుంటున్నారు.



ఆత్మకూరులో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## బిజెపి బూత్ స్థాయి సభ్యత్వం నమోదు...!

**ప్రతి ఒక్క పేద కుటుంబానికి అండగా బిజెపి ఉంటుంది.. ముఖ్య అతిథి హాజరైన అక్కల రామన్ గౌడ్..**

**వనపర్తి రూరల్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా సవాయిగూడెం గ్రామంలో గువ్వల శివ బూత్ అధ్యక్షులు, ఎస్ విశ్వేశ్వర్ రెడ్డి మండల బిజెపి ఉపాధ్యాక్షులు అధ్యక్షతన ఈ సభ్యత్వ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, రామన్న వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు బిజెపి సభ్యత్వ నమోదు చేస్తు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరే విధంగా ఇది ఉపయోగపడుతుందని బిజెపి సభ్యత్వం చేయ దం వలన రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క పేద కుటుంబా నికి అండగా బిజెపి ఉంటుందని నరేంద్ర మోడీ యొక్క ప్రధాన లక్ష్యం రైతుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగింది కాబట్టి తప్పకుండా ఈసారి ఎక్కువ మొత్తంలో అవుతుందని ఆశాభవాని వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మంచి ఓట్లు వేశారని యువకుల్లో మహిళల్లో అపూర్వ స్పందన ఉందని బిజెపి పట్ల నమ్మకం విశ్వాసం ఉందని ఇచ్చిన మాట తప్ప కూడా నెరవేరుస్తారని దేశం కోసం నిత్య నిరంతరం పరితపిస్తున్న మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ కాబట్టి గ్రామ గ్రామాల అభివృద్ధి వ్యక్తిగత అభివృద్ధి దేశ అభివృద్ధి కేవలం బిజెపి తన సాధ్యమవుతుందని ప్రజలలో విశ్వాసం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. సమయ గూడెం గ్రామంలో ప్రజలు పూర్తి విశ్వాసంతో సభ్యత్వం చేస్తూ స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఉచిత బియ్యం కిసాన్ సన్మానిది రైతులకు ఫర్టిలైజర్ గ్రామాల్లో సిసి రోడ్లు ట్రైన్లు లైట్లు కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతో సాధ్యమైందని వివరించారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కొత్త మధు సింహారెడ్డి, చింతకుంట ప్రశాంత మహేష్, వెంకట్ రెడ్డి దాస్లర్ మహేష్ దాసరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు

## బిజినేపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**బిజినపల్లి,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకేచోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. బిజినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003,04 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం తాము విద్యనభ్యసించిన పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబద్ధులు నేర్పిన గురువులు మల్లయ్యగౌడ్, మురళీమోహన్ చారి, రాజశేఖర్, ప్రసాద్, మురళీ, సత్యన్న, ఉమా దేవి, శిరీష అటెండర్ హఫిజ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరడంతో సందడి నెలకొంది. ఇకనుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికి మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. 20 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతామంటూ తీర్మాణాలు చేసుకున్నారు. పలువురు గురువులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ ఆత్మీయ నేస్తాలకు ఏదైనా ఆపద వచ్చిందంటే, కష్టాల కడలిలో కూరుకుపోయారంటే, ముందు వెనకా ఆలోచించకుండా మేమున్నామని భరోసా ఇచ్చే మిత్రులు దొరకడం నిజంగా అదృష్టంగా భావించవచ్చని చెప్పారు. నిజంగా అదృష్టంగా భావించవచ్చని చెప్పారు. ఒక రకంగా చెప్పాలంటే ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అపురూపమైన కలయికగా చెప్పవచ్చని ఎంత ఎత్తుకు ఎదిగినా చిన్ననాటి మిత్రులు ముందు ఎదుగుదల కనిపించదని వివరించారు. ఇలాంటి కార్యక్రమాలను స్వాగతించాలి, అభినందించాలి, భావితరాలకు స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలవాలని ఉపాధ్యాయులు అన్నారు. ఒకరికొకరు తోడుగా ఉన్నామనే సందేశం సభ్య సమాజానికి అందించాలని చెప్పారు.



2003,04 బ్యాచ్‌కు చెందిన బిజినేపల్లి జడ్పీహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థులు

## బస్టాప్‌ల వద్ద సబ్‌హైవే నిర్మాణాలకు ఎల్‌అండ్‌టి శ్రీకారం

**భూత్పూర్,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** భూత్పూర్ పరిధిలోని జాతీయ రహదారి-44 బస్టాప్‌ల వద్ద సబ్ హైవే రోడ్ పనులకు ఎల్‌అండ్‌టి శ్రీకారం చుట్టింది.ఆదివారం పట్టణపరిధిలోని శేరుపల్లి(బీ),నర్సింగాపూర్ రోడ్ క్రాస్‌ల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాతీయ రహదారి పక్కనే ప్రమాణీకు లు,ప్రజలు సురక్షితంగా వెళ్లేందుకు సబ్ హైవే నిర్మాణాలు చేపట్టనుంది. ఇందుకనుగుణంగానే సబ్‌హైవేలకు అడ్డంగా ఉన్న బస్టాప్‌లను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నారు.జిల్లాలోని హైవేల వద్ద ప్రమాదాలకు ఆస్కారముండే కొన్ని బ్లాక్‌స్పాట్లను కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఇదివరకు గుర్తించారు.ఆదివారం శేరుపల్లి(బి) జాతీయ రహదారిపై ఉన్న బస్టాప్,నర్సింగాపూర్ బస్టాప్ షెడ్ రేకులను ఎల్‌అండ్‌టి అధికారులు,సిబ్బంది తొలగించారు. ఈ కార్యమ్రంలో ఎల్‌అండ్‌టి రూట్ సేఫ్టీ ఆఫీసర్ రాకేష్‌గౌడ్ పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై ఉన్న బస్టాప్ షెడ్ పైకప్పును తొలగించిన దృశ్యం

## మిషన్ భగీరథ
## నీటికోసం కాలనీవాసులు నిరీక్షణ



మిషన్ భగీరథ పైప్‌లైన్ కట్‌చేసి వదిలేసిన దృశ్యం

**మక్తల్ టౌన్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో గల 8వ వవార్డు బాబు జగ్జీవన్‌రాం కాలనీ సమీపంలో గతనెల 13న భగీరథ మంచి నీటి పైప్‌లైన్ లీకేజీ గురించి మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్ దృష్టికి తీసుకువెళ్లినప్పటికిని ఇప్పటి వరకు రిపేరు పూర్తి చేయలేదు. పైగా గుంత తవ్వి పైప్ కట్ చేసి అలాగే వదిలేశారు. ప్రస్తుతం వర్షాకాలం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని వెంటనే పనులు పూర్తి చేయాలని, ఆ గుంతలో చిన్న పిల్లలు ముసలివాళ్లు పడిపోయే అవకాశం ఉంది. కావున వెంటనే పనులు పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి
## మాజీ యంపీపీ ఆర్థిక సహాయం




మృతుడికి నివాళి అర్పిస్తున్న మాజీ యంపీపీ

**దేవరకద్ర,సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బస్వాపూర్‌లో ఆదివారం మృతుడి కుటుంబానికి దేవరకద్ర మాజీ యంపీపీ కుర్వ రమాశ్రీకాంత్‌యాదవ్ ఆర్థికసహాయం అంజేశారు.బస్వాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వాకిటి అంజనేయులు తండ్రి వెంకటన్న మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొన్న మాజీ యంపీపీ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయాన్ని అంజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,గ్రామ బీర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**రాజాపూర్, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని నాన్‌చెరువు తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. రంగారెడ్డి గూడ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కల్వాల రాఘవేందర్ విద్యార్థులకు పెన్నులు, నోట్‌పుస్తకాలు, గణిత బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ విద్యార్థులు కార్యాచరణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరానికి చేరుకుంటారని తెలిపారు. ప్రతి సబ్జెక్టును ప్రణాళికాబద్ధంగా చదువుకోవడంతో సులభంగా అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ హనుమంత్‌నాయక్,బలరాంనాయక్,సంస్కార భారతీ సభ్యుడు గోనెల రాధాకృష్ణ, పాల్గొన్నారు.

## సాయినగర్ కాలనీ కమిటీ ఎన్నిక



సాయినగర్ కాలనీ నూతన కమిటీ

**జడ్చర్ల, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని సాయినగర్ కాలనీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలాది రమేశ్, ప్రధాన కార్యదర్శులుగా టి అశోక్‌రెడ్డి, నరేశ్, కోశాధికారులుగా సతీశ్‌కుమార్, చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులుగా పి కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా పి యాదిరెడ్డి,హర్యానాయక్,అశోక్,కార్యదర్శిగా కుర్మయ్య,సహకార్యదర్శిగా తారాసింగ్‌తోపాటు సలహాదారులుగాఎనిమిది మందిని, కార్యవర్గ సభ్యులుగా ఏడుగురిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కాలనీ నూతన అధ్యక్షుడు పాలాదిరమేశ్, నూతన కమిటీ సభ్యులకు కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని కమిటీ సభ్యుల సహకారంతో కాలనీని అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు.

## శరన్నవరాత్రులు

# వైభవంగా జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

జరుపుకొందామని, ఉత్స వాల యొక్క పవిత్రతకు ఏ మాత్రం భంగం కలగకుండా చూడాల్సి న బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఏ ధార్మిక కార్యక్రమాల్లో రాజకీయ ప్రమేయం, జోక్యం లేకుండా స్వేచ్ఛగా నిర్ణ యాలు తీసుకునే సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆయన పిలుపు నిచ్చారు. మన పండగలు వాటి ప్రాముఖ్యత గురించి భవిష్యత్ తరాల కు అందించాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. ఉత్స వాలు నిర్వహణ ఖర్చులు నిమిత్తం మున్సి పల్ కౌన్సి ల్ నుంచి రూ. 3 లక్షలు, తన వంతుగా రూ.50 వేలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, డా.మురళీధర్‌రావు, రవికుమార్, మోహన్ యాదవ్, కె. రామ చంద్రయ్య, బురుజు సుధాకర్‌రెడ్డి, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, జి. నాగేశ్వర్‌రెడ్డి, రామాంజనేయులు, గౌలి వెంకటేష్, బుట్ట వేదవ్రత్, ముత్యంస్వామి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## 231వాహనాలు సీజ్

(మొదటి పేజీ తరువాయి)

పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్స్ వెళ్ళడం వల్ల ప్రమాదం జరిగిన విషయాన్ని గమనించాలని వారికి సూచించారు. నిబంధనాలు ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే వాహన దారులు సామాజిక బాధ్యతతో రహదారి పై ప్రయాణించాలని ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ఇంటి నుండి మయటకు వచ్చిన సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోగలమనే నమ్మకం వాహన దారులు ప్రయాణికులకు కల్పించేలా ఉండాలన్నారు. ఈ మెగా తనిఖీల్లో వాహన దారులకు ఏలాంటి ఆటంకం కలుగకుండా తనిఖీలు చెప్పట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐలు రది బాబు, నాగేశ్వర్ రెడ్డి, టాటా బాబు, అసిస్టంట్ మోటార్ వెహికల్ ఎన్స్ పెక్టర్ రాజు, 18 మంది ఎస్సైలు, 180 మంది పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల మనిషి జానకి రాములు ..

**నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజాసేవకు కృషిచేసిన మహా మనిషి**



జానకిరాములును సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు

**ఖిల్లాగణపురం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ప్రభుత్వంతో పాటు ప్రజల కోసం నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారదుల పనిచేసిన మహా మనిషి జానకి రాములు అని మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన అన్ని పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజలు కొనియాడారు. గత నెల 31న వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని ప్రభుత్వ కొలువుకు శాశ్వతంగా దూరమైన జానకి రాములు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ కు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు ఘనంగా పదవీ విరమణ ఉత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘణపురం సర్పంచ్ వెంకటరమణ పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరిగా ఉంటుందని వారి పదవీకాలంలో ప్రజలకు చేసిన సేవలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. అనంతరం జానకి రాములును ప్రజాప్రతినిధులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బాధ సప్త హృదయాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బాల ప్రకాష్ ,బాబన్న ,గంజాయి రమేష్ ,విక్రమ్ యువశక్తి ఫౌండేషన్,కాగితాల మధు ,గొడుగు సత్యం ,బుచ్చిబాబు గౌడ్,గోపి,గోనెల శీను ,శంకర్,సింగిల్ విండో చైర్మన్ కామా రాజు, పలువురు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణాల వారికి ఒక లెక్క..

## బలహీన వర్గాల వారికి ఒక లెక్క..

**50యేళ్ల క్రితం ప్రభుత్వ స్థలంలో ఇండ్ల నిర్మాణాలు**



సర్వే నంబర్ 4లో ఖాళీ గా ఉన్న స్థలం

**ఖిల్లాగణపురం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మిల్కీ మియాన్ పల్లి గ్రామంలో సర్వే నంబరు నాలుగులో గ్రామానికి సంబంధించిన దేవాలయంతో పాటు 6 ఇండ్ల నిర్మాణం చేశారు. వీటిలో కొన్ని శిథిలావస్థకు చేరి కూలిపోగా రెండు సంవత్స రాల క్రితం పునర్నిర్మాణం చేశారు. వీటిలో గుంటి రాములు, కొనుగోలు చేసిన ఇల్లు శిథిలావస్థకు చేరడంతో రెండు సంవత్స రాల క్రితం రేకులతో ఇంటి నిర్మాణం చేశారు. దీంతో ఆగ్రహించిన కొందరు అగ్రవర్ణాల వారు ఈ స్థలంలో మహిళా మండలి భవనం ఏర్పాటు చేయాలని గతంలో తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అప్పటి తహశిల్దార్ వెంకటకృష్ణ సర్వేయర్ తో పాటు గిర్దార్లు పంపించి ఇండ్ల నిర్మాణం చేసిన మోకాను సర్వే చేసి గిర్దావారు సర్వేయర్ రిపోర్టును జిల్లా కలెక్టర్ కు నివేదించారు. ప్రభుత్వ స్థలములో దేవాలయం తో పాటు పల్లె పార్కు 6 ఇండ్లను నిర్మాణం చేశారని రిపోర్టును అందజేశారు. గత వారం రోజులుగా గ్రామానికి చెందిన కొందరు అగ్రవర్ణాల వాళ్ళు మహిళలను పురమాయించి బిసి బలహీన వర్గానికి చెందిన వ్యక్తి ఇంటిని కూల్చివేయాలని ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తిగత కక్షలతో ఇలాంటి పనులకు పురమాయిస్తున్నారని సంబంధిత జిల్లా అధికారులు కల్పించుకొని మోకా పై పంచనామ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు గుంటి రాములు అధికారులను వేడుకుంటున్నాడు

## ఉత్తమ ప్రైవేటు ఉపాధ్యాయ పురస్కారం ..



**కొత్తకోట సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ఉత్తమ ప్రైవేటు ఉపాధ్యాయ బెస్ట్ అవార్డును కొత్తకోట మున్సి పాలిటీ కేంద్రానికి చెందిన మందడి రాజశేఖర్ అందుకున్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినప్పుడు ఉత్తమ ప్రైవేటు ఉపాధ్యాయ పురస్కార మహోత్స వంలో ఈ అవార్డు అందుకున్నట్లు రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉపాధ్యాయ బృందం ,కొత్తకోట ఆరోగ్య వాకింగ్ క్లబ్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, వాకింగ్ క్లబ్ సభ్యులు మందడి రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే

**అయిజ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏక్లాస్‌పురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, మండల కేంద్రంలో అనేక కార్యక్రమాలలో చురుకుదనంగా పాల్గొని మంచి కార్యకర్తగా పేరుపొందిన, వీరభద్రప్ప అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం మృతుడి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వావిలాల రంగారెడ్డి, ఏక్లాస్ పురం జడ్పిటిసి పుష్ప , నరసింహారెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్, ఏక్లాస్ పురం మాజీ సర్పంచు ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు కానికే ఆంజనేయులు, బ్యాటరీ నర్స ప్ప, నరసింహులు, శ్రీను, తదితరులు ఉన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు..



వెలుగుతున్న వీధిలైట్లు

**పెబ్బేరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని కొత్త సూగూరు గ్రామంలో గత కొంత కాలం నుండి కనిపించని అధికారులు జాడలేని పంచాయతీ కార్యదర్శి సమస్యలు ఎవరితో చెప్పాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కి గత కొన్ని నెలలుగా అందని జీతభత్యాలు విధులకు ఆటంకాలు అసలు అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్న సిబ్బంది.పట్టపగలు వీధి దిపాలు అలానే వదిలేస్తున్నారు. గ్రామంలో మంచి నీళ్ల రాకపోవడంతో ప్రజల ఇక్కట్లు .ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని గ్రామానికి సెక్రటరీ నియమించి గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు తీర్చాలని వారు కోరుతున్నారు.

# రైతులు ఆర్గానిక్ పంటలను పండించాలి..

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి



అంతర్ జాతీయ ఆర్గానిక్ దినోత్సవం సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడు తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి



చిన్నారెడ్డిని సన్మానం చేస్తున్న బెహన్ జి లు అరుంధతి, మంజులత,అయ్యప్ప రెడ్డి లు

**గద్వాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** రైతుల ఆర్గానిక్ పంటలను పండించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి కోరారు. వర్మి కంపోస్టు ఎరువుల ద్వారా పంటలను ఉత్పత్తి చేయాలన్నారు, గద్వాల బ్రహ్మకుమారి సమస్త ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ ఆర్గానిక్ దినోత్స వం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. అధిక పురుగుల మందులు, ఎరువులు వాడడం వల్ల అనేక రకాల రోగాలు, జబ్బులు వస్తున్నాయని అన్నారు. భవిష్యత్‌లో పంట పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున, రైతులు అప్రమత్తమై వర్మీ కంపోస్ట్ ఎరువులతో పండించాలన్నారు. వర్మి కంపోస్టు వాడకం వల్ల నేలలు సారవంతమతాయన్నారు. రైతులు తిరిగి పాద పద్ధతిలో వ్యవసాయ చేయాల్సి న అవసరం ఏర్పడిందన్నారు. రైతులు పాడి పశువులను పెంచి పోషించాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు తదితరాలను పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని ఉపాధి రంగంగా తమతో పాటు తమ పిల్లలను కూడా వ్యవసాయ అలవాట్లను, పద్ధతులను నేర్పించాలని రైతులను కోరారు. సన్న, చిన్న కారు మధ్య కారు రైతులు చిరుధాన్యాలను కూరగాయాలను ఆకుకూరలను ఉత్పత్తి చేయాలన్నారు, ఆకుకూరలు తక్కువ కాలంలో పండించి అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. రైతులు పశు సంపదను పెంచుకోవడం వల్ల అనేక లాభాలు పొందవచ్చు అన్నారు. జవహర్లాల్ నెహ్రూ లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ తదితరులు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధ్యాన్యత ఇచ్చారన్నారు. వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి నేడు 145 కోట్ల దేశ జనాభా కు సరిపడే ఆహారావు ఉత్పత్తులను రైతులు పండిస్తున్నారన్నారు. దేశానికి సరిహద్దులో జవాన్ సేవలు ఎంత ముఖ్యమో, కిసాన్ సేవలు కూడా అంతే ముఖ్యమని చిన్నారెడ్డి అన్నారు.బ్రహ్మకుమారి జెహన్ జీ మంజులత మాట్లాడుతూ రైతులు ఆధ్యాత్మిక తో ఆర్గానిక్ పంటలు పండించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్గానిక్ పంటలు పండిస్తున్న రైతులను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి సన్మానించారు. మెమొంటోలను బహుకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి ప్రతినిధులు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి కి ఘనంగా సన్మానించారు. అయ్యప్ప రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి కృష్ణకాంత్, మాజీ జెడ్పిటిసి పటేల్ అరుణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి బ్రహ్మ కంప్యూటర్ నిర్వాహకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం, పత్రికా రంగం



సదస్సులో మాట్లాడుతున్న పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ఇక్బాల్ పాషా

**గద్వాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యం ,పత్రిక రంగం ప్రమాదంలో ఉందని,జర్నలిస్టులకు రక్షణ కరువైనదని వక్తలు సత్యనారాయణ ,ఇక్బాల్ పాషాలు అన్నారు. పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివవారం స్థానిక టీ జే ఏ సి కార్యాలయంలో సంస్థ జిల్లా కన్వీనర్ డి హనుమంతు అధ్యక్షతన జరిగిన సెమినార్ విజయవంతమైంది. ప్రజాస్వామ్యం జర్నలిజం, నూతన క్రిమనల్ చట్టాలు దేశ అవసరాలు అనే అంశాలపై వక్తలుగా సత్యనారాయణ,ఎండీ ఇక్బాల్ పాషా సభనుద్దేశించి చేసిన ప్రసంగాలు సభికులలో సృజనాత్మక ఆలోచనలు రేకెత్తించాయి.ప్రజాస్వామ్యానికి వెన్నెముక కావాల్సి న జర్నలిజం అభద్రతలో చిక్కి అల్లాడే పరిస్థితులు దాపురించాయన్నారు. ఇది దేశ అభివృద్ధి, భద్రతకు పొంచి ఉన్న ముప్పును సూచిస్తుందని ,చరిత్ర పొడవునా జర్నలిజం పై హింస పైచేయిగా కొనసాగుతున్నదని రుజువు చేస్తున్నదని నిజాలు నిర్భయంగా రాస్తున్నందున ప్రాణాలు పోగోట్టుకుంటున్న పత్రికా విలేఖరుల ఉదంతాలను షోయబుల్లాఖాన్ నుండి గౌరీలంకేష్ దాకా సోదహరణగా వివరించారు. వక్త నారాయణ రావు అన్నారు. ఇటీవల రూపొంది జులై 1 నుండి అమలులోకి వచ్చిన మూడు భారతీయ నూతన క్రిమినల్ చట్టాలు కోర్టుల్లో లక్షలదిగా పేరుకు పోయిన పెండింగ్ కేసుల సమస్యను మరింత జటిలం చేసేవిగా ఉందని, పౌరులను పాలితుల స్థాయికి దిగజార్చి,బాధ్యతలకే పరిమితం చేసి రాజ్యాంగం కల్పించిన హక్కులను నిర్వీర్యం చేసేవిగా,అణచివేతను తీవ్రం చేసేవిగా పోలీసులకు,అపరిమిత అధికారాలను కట్టబెట్టేవిగా ఉన్నాయాన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని, విస్తృతచర్చ లేకుండానే అనేక స్థాయిల్లో చర్చించామని బుకాయించి ఆధరా,బాదరాగా ఎన్నికల క్లిష్ట సమయంలో వర్షాకాల పార్లమెంట్ స్టెషన్ చివరిరోజు చర్చకు తావు లేకుండా ప్రవేశపెట్టి,శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు భద్రత అంశంపై చర్చ సందర్భంలో ఉభయ సభలనుంచి 146 మంది ప్రతిపక్ష సభ్యులను బహిష్కరించి అమోదానికి ప్రయత్నించి 2వ బిల్లును ఉప సంహరించుకొని డిసెంబర్ 19న మళ్ళీ మూడు చట్టాల రెండో బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవ ఆమోదం జరుపుకొని,రాష్ట్రపతి సంతకంతో గజిట్లో ప్రచురించి జులై,నుండి అమలులోకి వస్తుందని ఫిబ్రవరి 24 న నోటిఫికేషన్ జారీ జరిగిందన్నారు. చట్టాల రూపకల్పనలో విధాల దృక్పథమే ఉంటే...విస్తృత ,సమగ్ర చర్చ జరుగకుండా ప్రతిష్టాత్మాక దేశ ముఖ్య చట్టాల అమలులో ఇంత ఆదరాబాదర తొందర ఎందుకని ప్రశ్నించారు.ఆచరణలో అసలు సారం ఏమిటో ఎవరికి అర్థం కావటం లేదన్నారు. నిజానికి ఇప్పుడు దేశం ఎదురుకుంటున్న అదుపులేని నిత్యాసరాల ధరలూ, మహిళలపై పెచ్చురిల్లుతున్న హింస, విదేశీ స్వదేశీ కార్పొరేట్ శక్తుల కు దేశ వనరుల తరలింపు, లాభదాయక ప్రభుత్వపరంగా సంస్థల అమ్మకాలూ, నిరుద్యోగం, వ్యవసాయరంగ సంక్షోభం, రైతు ఆత్మహత్యలూ తదితర తక్షణ సవాళ్లకు పరిష్కారాలు ప్రభుత్వం చూపడం లేదన్నారు. నూతన క్రిమినల్ చట్టాలు దేశ అవసరాలు అంశంపై ఉపన్యసించిన వక్త ఎండీ ఇక్బాల్ పాషా అభిప్రాయపడ్డారు. సెమినార్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట స్వామి ,కార్యవర్గ సభ్యుడు నర్సి ంహా,సిఎల్సి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుభాస్,రైతు సంక్షేమ సమితి కృష్ణయ్య, గోవిందు,పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ బాబు, ఎంఆర్పీఎస్ రహేమతుల్లా,సాదతుల్లా, రచియిత ,కవీ జానజ్వాల ,నాగేశ్వరా చారి తదితరులు పాల్గొని సందేశమిచ్చారు.

### తెలుగు విశ్వ విద్యాలయం పేరు మార్పుపై

# రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి...

**- జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ**



బచ్చు రామకృష్ణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తెలుగు విశ్వ విద్యాలయం పేరు మార్పుపై మరోసారి పునరాలోచించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు మాట్లాడే రెండు రాష్ట్రాల ప్రజల కోసం స్వాతంత్ర సమరయోధులు పొట్టి శ్రీరాములు 56 రోజుల పాటు అమరణ నిరాహర దీక్ష చేపట్టి ప్రాణాలర్పించి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను సాధించిన మహనీయుడి కీర్తిని గుర్తించుకునేలా తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును అనాడు ఖారురు చేశారని ఆయన గుర్తు చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును ఖారరు చేయడంతో మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో ఉన్న యావత్ ఆర్యవైశ్యులతో పాటు తెలుగు భాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలుగు విశ్వ విద్యాలయం పేరు మార్పుపై ప్రభుత్వం మరోసారి పునరాలోచించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల పరిధిలోని జిల్లా, మండల, పట్టణ మహాసభ, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి నిరసన కార్యక్రమాలు, వినతి పత్రాలను అందించి ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని ఆయన కోరారు.

## ఇచ్చిన హామీలను

# అమలు చేస్తున్నాం..

**మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్**



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్

**కొత్తకోట సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ఇచ్చిన హామీలను మా ప్రభుత్వం అమలు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. వంట గ్యాస్ సబ్సి డీ లబ్ధిదారులను గుర్తించి నేడు జరగబోయే దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కార్యక్రమానికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగే ఎమ్మెల్యే ప్రోగ్రాం గురించి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బిచుపల్లి యాదవ్, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులుతో కలిసి మాట్లాడారు. సోమవారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని స్థానిక బిపిఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఒకటి మహిళలకు గ్యాస్ 500 కె గ్యాస్ సిలిండర్ అందజేసే సబ్సి డీ ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని తెలిపారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా అందజేస్తారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన పనిచేస్తుందని సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా పనిచేస్తుందని ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. సబ్సి డీ పోందుతున్న ప్రతి ఒక్కరికి వివరించి కార్యక్రమానికి తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి ,బోయేజ్, గొల్లబాబు, ఎల్లంపల్లి, నరేందర్ రెడ్డి, బాల్‌రెడ్డి, డబ్బ సలాం, మిషేక్,పెంటన్న యాదవ్, మోహన్ రెడ్డి,సాయిలు యదవ్, ముస్తఫా,నరేందర్ సాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు కనీస వేతనం ఇవ్వాలి

**వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు బచ్చు రాము**



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న రేషన్ డీలర్లు

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని రేషన్ షాప్‌లకు సరఫరా అవుతున్న సరుకులు సరైన తూకం లేకుండా సరఫరా చేస్తున్నందున రేషన్ డీలర్లు నష్టపోవుచున్నందున సరుకులు సరైన తూకం చేసి పంపుట ,హమాలీల పెత్తనం నిలువరించాలి అని శాసనసభ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని రేషన్‌డీలర్లకు కనీస వేతనం రూ.5000/- , క్వింటాలుకు రూ.300/-కమీషన్ 9రకాల నిత్యావసర వస్తువుల పంపిణీకి హామీ ఇచ్చి యున్నందున ఆ హామిని అమలు చేయాలి.రేషన్ డీలర్ అకాల మరణం సంభవిస్తే రూ.20,000/-దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయం, ఇన్సూరెన్స్ రూ.10,00,000/- అందించి డీలరు కుటుంబాన్ని ఆదుకోవాలి.రేషన్ డీలరకు షాపులకు వచ్చే సరుకును దింపుడు హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరించాలి.కోవిడ్,కరోనా సమయాల్లో మరణించిన రేషన్ డీలర్లకు ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.రేషన్ షాపులకు తూకం తక్కువ బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్న వాటిని వాపసు తీసుకోవాలి.రేషన్ డీలర్లపై హమాలిల దౌర్జన్యం ,హమలి ఖర్చులు కాకుండా చాయ తాగడానికి లారీ డ్రైవరు బత్తా అని గొడపడి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. కావున మాయందు దయవుంచి పై విషయములను పరిశీలించి మా ఇబ్బందులను తొలగించి రేషన్ షాపులలో 9 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ చేయగలరని తమరిని ప్రార్థిస్తున్నాము.ఈ కార్యక్రమంలో వనపర్తి రేషన్ డీలర్లు రాఘవేంద్ర ,ప్రవీణ్ ,ఆనంద్,మన్యం,జనార్దన్ గోపి పాల్గొన్నారు.

# మరణించిన గొర్రెల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.యాదగిరి డిమాండ్**



మాట్లాడుతున్న అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. యాదగిరి

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** తెలంగాణకు చెందిన నారాయణపేట జిల్లా గొర్రెల రైతులు గొర్రెల మేపుల కోసం తెలంగాణతో పాటు కర్ణాటక రాష్ట్రం వివిధ ప్రాంతాలకు గొర్రెలతో వలస వెళ్లి గొర్రెలను మేపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. అక్కడ వీరి పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంటుంది. సమయానికి నీళ్లు తిండి లేకుండా అనారోగ్యము వస్తే వైద్యం అందక అక్కడే మరణించిన సందర్భాలు కోకోల్లలు. ఇన్ని కష్ట నష్టాలను భరించి వలస వెళ్లిన గొర్రెల రైతులకు మరో రకమైన ఘోరం జరిగింది. కర్ణాటక రాష్ట్రం రాయిచూర్‌లో మాన్వి బైపాస్ రోడ్డు దగ్గర రైల్వే బ్రిడ్జిపై కర్ణాటక రాష్ట్రం ప్రైవేట్ బస్సు (విజయనంద్ ట్రావెల్స్) బస్సు నంబర్ ఎంహెచ్ 12 టివి 6086 గల బస్సు ఢీకొని తెలంగాణ రాష్ట్రానికి చెందిన నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం ఓబులాపురానికి చెందిన పూజారి సీనప్ప, లక్ష్మీపురం అనంతమ్మ గంటే మల్లేష్, రైతులకు చెందిన 155 గొర్లు మరణించడం జరిగింది. ఈ సంఘటన చూపరులను కలచివేసింది. ఈ విషయం రైతులతో పాటు గొర్రెల కాపరుల సంఘాల నాయకులు బస్సు ట్రావెల్స్ యజమానులను సంప్రదించి నష్టపరిహారం ఇవ్వమని కోరగా ట్రావెల్ యజమాని మానవత్వం మరిచి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోమనడం దారుణమన్నారు. ట్రావెల్ యజమాని వల్ల నష్టపోయిన రైతాంగానికి తక్షణ సహాయంగా ప్రతి రైతుకు ఐదు లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రమాదానికి గురై మరణించిన గొర్రెల రైతులను ఆదుకోవాలన్నారు.

## రైలు కింద పడి

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతిచెందిన వ్యక్తి

**దేవరకద్ర,సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** దేవరక ద్ర మండలం డోకూర్-దేవరకద్ర మార్గమద్యలో ఆదివారం ఓ గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందాడు.దీంతో విషయం తెలుసుకొన్న రైల్వే ఎస్ఐ అక్బర్ సంఘటన స్థలానికి వచ్చి శవపంచనామ నిర్వహించారు. మృతుడు దాదాపు 65 వయస్సు కల్గి ఉంటాడని ఆయన తెలిపారు.మృతుడ్ని ఎవరు గుర్తుపట్టలేదు.దీంతో మృతుడి శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటన పై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ అక్బర్ తెలిపారు.